# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 19 డిసెంబర్ 2023 | పేజీలు 10


## శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు

### టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



- 10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం
- శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారం 10 రోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని, ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లపై వివిధ విభాగాధిపతుతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ డిసెంబరు 23న తెల్లవారుజామున 1.45 గంటలకువైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించి, జనవరి ఒకటో తేదీ రాత్రి 12 గంటలకు మూసివేస్తా మన్నారు. అదే విధంగా ఇతర వివరాలను ఈవో తెలియజేశారు. తిరుమలలోని క్యూలైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండకుం డా శ్రీవారి దర్శనం చేసుకోవడానికి వీలుగా ...2లో...

### వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం

# పేదలకు వరం

## ఉచిత వైద్య ఖర్చు పరిమితి రూ.25 లక్షలకు పెంపు

- జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో జిల్లాది ప్రథమ స్థానం
- రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ క్రింద పేద వారికి ఉచితంగా వైద్యం అందిస్తోందని, వైద్య ఖర్చు పరిమితిని ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రూ.25 లక్షలకు పెంచారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి వెలగపూడి సిఎం క్యాంప్ కార్యాలయం నుండి మెగా ఆరోగ్యశ్రీ ...2లో...

### 2047 నాటికి స్వావలంబన అభివృద్ధి చెందిన

# భారతదేశం లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనే వికసిత్ భారత్ సంకల్ప లక్ష్యం

**- రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

2047 సం. నాటికి భారత్ ఒక మాహా శక్తివంతమైన దేశంగా నిలవనున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు అవగాహన కలిగి వినియోగించుకోవాలని, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందు కే ఈ కార్యక్రమం అన్నారు. సోమవారం మధ్యా హ్నం స్థానిక శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రియ దర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి, జిల్లా కలెక్టర్ కే వెంకటరమణారెడ్డి, ఎంఎల్సి సిపా యి సుబ్రహ్మణ్యం, నగర పాలక సంస్థ మేయర్, కమిషనర్ శిరీష, హరిత, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం సందర్భంగా హాజరైన . ..2లో...

### టి డి ఆర్ బాండ్ల వ్యవహారం లో అధికార పార్టీ నేతల అక్రమాలు, అవినీతి పై

## విచారణ జరిపించాలి



**మంగళం మేజర్ న్యూస్ :**

టిడిఆర్ బాండ్ల వ్యవహారం లో అధికార పార్టీ నేతల అక్రమాలు, అవినీతి పై విచారణ జరిపించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా పర్యటనల భాగంగా సోమవారం శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ చేరుకున్న ...2లో...

### రేణిగుంట విమానాశ్రయంలో

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఎమ్మెల్సీ సిపాయి ఘన స్వాగతం

**మంగళం మేజర్ న్యూస్ :**



తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ను ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం శాలువా పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్క రించి అభినందించార్కు

### తొండవాడకు

## జలజీవన్ మిషన్ అవార్డు

- రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా సర్పంచ్ కి బహుమతి
- మరింత బాధ్యతగా పనిచేస్తాం
- సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి కోళాయి ( జలజీవన్ మిషన్) పథకం ద్వారా సురక్షిత మంచినీరు అందించాలనే పక్రియ చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ విజయవంతమ యింది. ఇందుకుగాను జల జీవన్ మిషన్ పథకానికి అవార్డు తొండవాడకు వరించింది. ఈ సందర్భంగా చంద్రగిరి మండలం తొండవాడ సర్పంచ్ మల్లం దీపిక రెడ్డికి రాష్ట్ర గవర్నర్ అవార్డును ప్రధానం చేశారు. వివరాల్లోకి వెళ్ళగా.చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీలో ప్రతి ఇంటికి తాగు నీటి ...2లో...

### రేపు 'చంద్రగిరి'లో

## "వైఎస్సార్ మెగా జాబ్ మేళా"

**33 మల్టీ నేషనల్ కంపెనీలలో.. 3,500 ఉద్యోగ అవకాశాలు**

తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి



**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**

చంద్రగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంకల్పించానని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ బుధవారం చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాల వేదికగా ...2లో...

...6లో...

## ప్రజాహితం.. సీఎం జగనన్న అభిమతం

తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉద్ఘాటన

ప్రతి పల్లెకు రూ.1 కోటి నిధులు ఆమోదం

సచివాలయం వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన

పంచాయతీలో రూ.కోట్లలో సంక్షేమ నిధులు

రూ.2 కోట్లకు పైగా నిధులు అభివృద్ధి పనులకు

## వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం...

**(మొదటిపేజీ తరువాయి)**

అవగాహన కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సచివాలయం నుండి మంత్రి తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్, ఎస్.పి రిషాంత్ రెడ్డి, నగర మేయర్ అముద, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ కె జే శాంతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జబ్బులతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి వారికి డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మన రాష్ట్రం, పొరుగు రాష్ట్రాలలో గల కార్పొరేట్ ఆసుపత్రులలో దాదాపు 3200 జబ్బులకు ఉచితంగా వైద్యం అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న వైద్య ఖర్చు పరిమితి రూ.25 లక్షల వరకు పెంచిందని, ఈ పథకం పేద వారికి ముఖ్యమంత్రి అందించిన వరం అని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు డా. వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితమైన వైద్యం అందించడం జరుగుతున్నదని, ఇప్పటి వరకు డా. వై. యస్. ఆర్ ఆరోగ్యశ్రీ, వై. యస్. ఆర్ ఆరోగ్య ఆసరా క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏడాది దాదాపు రూ.4,100 కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు వహిస్తున్నారని, దీనికి అనుగుణంగా నాడు - నేడుతో ఆసుపత్రులను ఆధునీకరణ, వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించడం, ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు, వైద్య కళాశాలలో రిసెర్చ్ సెంటర్ లను ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునీకరణ, నిర్మాణంలో ఉన్న 17 మెడికల్ కళాశాల నిర్మాణపు ఖర్చులు మొత్తం రూ.32,279 ఖర్చు చేశారన్నారు. ఆరోగ్య సురక్ష మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక వైద్య పరీక్షలు చేసిన జిల్లాల్లో చిత్తూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని, 2024 జనవరి 2 నుండి ప్రారంభం కానున్న రెండవ విడత కార్యక్రమంను అదే స్థాయిలో నిర్వహించి ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో గత నాలుగున్నర సంవత్సర కాలంలో దాదాపు 33,20,000 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించుటకు రూ.635 కోట్లు, శస్త్ర చికిత్స అనంతరం అందించే ఆరోగ్య ఆసరా ద్వారా 1,30,000 మందికి రూ.62 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. జిల్లాలో 4,73,877 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేశామని, 77 నెట్ వర్క్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి డి ఎం అండ్ హెచ్ ఓ డా.ప్రభావతి దేవి, జెడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. సుదర్శన్, డిపిఓ లక్ష్మి, డిఐఓ డా.రవిరాజు, చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డా.అరుణ్ కుమార్, సంబంధింత అధికారులు, కార్పొరేటర్ హరిణి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు 'చంద్రగిరి'లో...

**(మొదటిపేజీ తరువాయి)**

"వైఎస్సార్ మెగా జాబ్ మేళా" నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ జాబ్ మేళాలో 33 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. 3,500 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు మెగా జాబ్ మేళా కు విచ్చేసే యువతకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేళాలో పదవ తరగతి నుండి ఇంటర్, బీటెక్, ఎంబీఏ విద్యార్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. వేతనం రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు ఇచ్చే ఉద్యోగ అవకాశాలు కలవన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించే అవకాశం ఉన్న కంపెనీలను మాత్రమే ఆహ్వానించినట్లు వివరించచబడినటువంటి కంపెనీలను మాత్రమే ఆహ్వానించినట్లు వివరించారు. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే వైఎస్సార్ మెగా జాబ్ మేళాకు అర్హత ధ్రువపత్రాలతో తరలిరావాలని కోరారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైఎస్సార్ మెగా జాబ్ మేళాను జయప్రదం చేయాలని ఆశించారు.

## తొండవాడకు...

**(మొదటిపేజీ తరువాయి)**

కొళాయిలు (జలజీవన్ మిషన్) పథకం ద్వారా అందజేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో సైతం దాదాపు 1380 గృహాలకు ఈ పథకం ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీటి కొళాయి ఏర్పాటు చేసి అవసరమైనంత నీటి వసతిని ప్రజలకు కల్పించారు. గత జనవరి నెలలో కేంద్ర ప్రభుత్వ టీం పలు పంచాయతీలను తనిఖీ చేసి నివేదికులను పంపింది. అప్పట్లో కేంద్ర జలజీవన్ మిషన్ సభ్యులు చంద్రగిరి పంచాయతీకి వచ్చి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. తాగునీటి సదుపాయాలు బేష్ గా ఉండడంతో కేంద్ర జలజీవన్ కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనం తరం ఈ పంచాయతీకి సంబంధించిన నివేదికలను కేంద్ర ప్రభుత్వంకు సమర్పించారు. ఈ పంచాయతీలో తాగునీరు అందించే విధానంపై సంతృప్తి చెందిన కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు తొండవాడ పంచాయతీకి జల జీవన్ మిషన్ అవార్డుకు ఎంపిక చేశారు.

**రాష్ట్ర గవర్నర్ చేతులమీదగా సర్పంచ్ కు అవార్డు ప్రధానం**

జల జీవన్ మిషన్ పథకంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన తొండవాడ పంచాయతీ సర్పంచ్ మల్లం దీపికా రెడ్డికి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీని అత్యుత్తమ పంచాయతీగా అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం...

**(మొదటిపేజీ తరువాయి)**

డిసెంబరు 22వతేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని 9 కేంద్రాలలో 90 కౌంటర్ల ద్వారా కోటా పూర్తయ్యేంత వరకు మొత్తం 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తాం. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, భైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్‌పి హైస్కూల్‌లో ఉచితంగా సర్వదర్శన టోకెన్లు పొందవచ్చు.

**డిసెంబరు 22వ తేదీకి సంబంధించిన ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు చేయడమైనది...**

దర్శన టోకెన్లు గల భక్తులకు మాత్రమే తిరుమలలో గదులు కేటాయించడం జరుగుతుంది. తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో వలెనే ఈ సంవత్సరం కూడా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు, కుటుంబ సభ్యులకు పరిమిత సంఖ్యలో మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుంది. 10 రోజుల పాటు సిఫారసు లేఖలు స్వీకరించబడవు. వైకుంఠ ద్వార దర్శన ఫలితం 10 రోజలు పాటు ఉంటుంది. కావున విఐపిలు, ఇతర భక్తులు పది రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది. టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులను 24 గంటలు ముందు మాత్రమే తిరుమలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చు. కానీ దర్శనం ఉండదు. వారు తలనీలాలు సమర్పించి ఇతర సందర్శనీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చు. దర్శన టోకెన్లు పొందిన భక్తులు తమ టోకెన్లపై సూచించిన తేదీ, సమయానికే శ్రీవారి దర్శనానికి రావాలని విజ్ఞప్తి. దూరప్రాంతాల్లో ఉన్న భక్తులు టీటీడీ వెబ్‌సైట్, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా టోకెన్ల లభ్యత తెలుసుకున్న తరువాతే తిరుమల ప్రయాణం ఖరారు చేసుకోగలరు.

## 2047 నాటికి స్వావలంబన అభివృద్ధి చెందిన...

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రముఖు లందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రభుత్వం, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో, పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్‌లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్‌లో చురుకుగా నిమగ్నమై ఉంది. సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య తదితర అవసరమైన సేవలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందుబాటులో ఉంచడం లక్ష్యం అని తెలిపారు. లాస్ట్ మైల్ డెలివరీని సులభతరం చేయడానికి పౌరులకు లభించే ప్రయోజనాలు, వివిధ సౌకర్యాల గురించి అవగాహన కల్పించడం ఇందులో మరొక దశ అని అన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందేలా అవగాహన కల్పించడంతో పాటు కోట్లాది మంది పౌరుల నిర్లక్ష్య భావనను దూరం చేయడం ఈ యాత్ర లక్ష్యం. 2047 నాటికి స్వావలంబన అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడం, భారత ప్రభుత్వ పథకాల సంతృప్తతను సాధించడం, దుర్బల జనాభాను చేరుకోవడంపై దృష్టి సారించడం యాత్ర లక్ష్యం అని, వివిధ పథకాల కింద అర్హులై ఉండి, కానీ ఇప్పటివరకు ప్రయోజనాలను పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి సమాచార వ్యాప్తి పథకాల గురించి అవగాహన కల్పించడం, వారి వ్యక్తిగత కథనాలు, అనుభవ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పరస్పర ముఖాముఖి ద్వారా పౌరుల నుండి నేర్చుకోవడం, యాత్ర సమయంలో నిర్ధారించబడిన వివరాల ద్వారా సంభావ్య లబ్ధిదారుల నమోదు దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. గ్రామాల సర్వే గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేద ప్రజల సంక్షేమానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, శాఖల క్రియాశీల భాగస్వామ్యంతో మొత్తం ప్రభుత్వ విధానాన్ని అవలంబించడం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ప్రచారం ప్రారంభించబడిందని, సంస్థలు, దేశ పౌరుల ప్రయోజనం కోసం విక్షిత్ భారత్ విజన్‌ను సాకారం చేయడం కోసం, అన్ని వాటాదారుల విస్తృత భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే 25 సంవత్సరాలను 2047 వరకు పొడిగించడాన్ని 'అమృత్ కాల్' అని పిలుస్తామని, "అమృత్ కాల్" సమయంలో తీసుకున్న నిర్ణయాలు చర్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తరచుగా చెబుతూ ఉంటారని తెలిపారు. భవిష్యత్ సహస్రాబ్దిపై లోతైన శాశ్వత ప్రభావాన్ని కలిగి ఉంటాయని, భారతదేశం మరియు భారతదేశ పౌరుల శ్రేయస్సు యొక్క కొత్త శిఖరాలను అధిరోహించడం అమృత్ కాల్ లక్ష్యం. 'అమృత్ కాల్' భారతీయుల జీవితాలను మెరుగుపరచడ గ్రామాలు నగరాల మధ్య అభివృద్ధిలో అంతరాన్ని తగ్గించడం లక్ష్యం అని అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను చివరి మైలు ప్రజల వరకు చేరేలా లక్ష్యంగా సాగుతోందని దేశంలోని ఏ అర్హతగల వ్యక్తి కూడా అభివృద్ధి పయనానికి దూరంగా ఉండకూడదని, పేదలు వెనుకబడితే దేశం సుభిక్షంగా ఉండదని, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలను సమ్మిళిత అభివృద్ధి ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే లక్ష్యం అని గుర్తు చేశారు. దేశ ప్రధాని మోదీ చెప్పినట్లుగా "ప్రభుత్వం పౌరుల అవసరాలను గుర్తించి వారికి వారి హక్కులను అందించాలి. ఇది సహజ న్యాయం, ఇది సామాజిక న్యాయం", అని కోట్ చేశారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌ల గురించి అర్హులందరికీ అవగాహన కల్పించాలని, వివిధ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ల క్రింద అందించే ప్రయోజనాలను పొందాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పౌర సమాజ సంస్థల సభ్యులందరినీ నేను అభ్యర్థిస్తున్నానని కోరారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు అందరూ చురుగ్గా పాల్గొంటేనే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతం అవుతుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేలా తిరుపతి జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు పి ఎం కిసాన్ యోజన, ఫసల్ భీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీ ఎం పోషణ అభియాన్, పీఎం ఆవాస్ యోజన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహ వసతి, పీఎం పెన్షన్, అటల్ పెన్షన్ వంటి తదితర బృహత్తర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పీఎం విశ్వ కర్మ యోజన, అమృత్ సరోవర్, జల జీవన్ మిషన్, పీఎం కిసాన్ వంటి పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటిని ప్రజలకు అందచేస్తున్నమని కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనాలు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్దేశిత షెడ్యూల్ మేరకు పర్యటిస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం పిఎం రికార్డెడ్ సందేశం ఎల్ఈడి తెరపై ఆహుతులు వీక్షించారు. గవర్నర్ ప్రసంగానికి ముందు మన సంకల్పం - వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనాన్ని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర పాలక సంస్థ,మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, డిఆర్డిఎ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ఫర్మేషన్, నెల్లూరు వారి స్టాల్ లను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది పొంది వారి జీవన ప్రమాణాలను పెంపొందించుకుని ఆదర్శంగా నిలిచిన లబ్ధిదారులను గవర్నర్ సన్మానించారు. ఎమెల్సి సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్వ గురువు అంటే భారత దేశం అని, గోధుమ ఎగుమతి, కరోనా వ్యాక్సిన్ ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. సాగర మాల ద్వారా అభివృద్ధి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందన్నారు.

## టి డి ఆర్ బాండ్ల వ్యవహారం లో అధికార పార్టీ నేతల ...

**(మొదటిపేజీ తరువాయి)**

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను నేతలుమర్యాద పూర్వకంగా కలిశారు. బిజెపి నేతలు ఆయనకు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందించారు. అనంతరంరాష్ట్ర గవర్నర్ ను ఏపీ రాష్ట్ర నేతలు భాను ప్రకాష్ రెడ్డి డాక్టర్ శ్రీహరి ముని సుబ్రహ్మణ్యం తదితరులు శాలువ పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## కార్మిక పోరాటాలను ఉధృతం చేద్దాం

**- ఏఐటీయూసీ సభలో నేతలు**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దీర్ఘ కాలిక కార్మికులు సమస్యలు సాధనకు కార్మిక పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో రెండవ రోజైన సోమవారం ఏఐటీయూసీ ప్రతినిధులు మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ప్రతినిధులను ఉద్దేశించి మురళి, నాగసుబ్బారెడ్డి మాట్లాడారు. 104 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతం పరిశ్రమలకు నిలయం అన్నారు. ఇది పోరాటాల గడ్డ అని.. ఇలాంటి చోట సంఘ నిర్మాణం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఉద్యమ విస్తరణకు కొత్త సంఘాల ఏర్పాటు ఆవశ్యకత గురించి వారు వివరించారు. ఇక కార్మికవర్గంపై పాలకులు వివక్ష చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ సర్కారు నియంతృత్వ పోకడలతో సమ్మె హక్కును కూడా కాలరాస్తోందన్నారు. ఇలాంటి తరుణంలో అసంఘటిత కార్మికులు ఏకతాటిపైకి వచ్చి పాలకుల మెడలు వంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల చట్టాలను కాపాడుకోవాలన్నారు. లేబరు కోడ్ లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలన్నారు. ఇక తిరుపతి జిల్లాలో ఏఐటీయూసీని బలోపేతం చేయడానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికవర్గంలోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. జగన్ సర్కారు కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకోవాలని వారు డిమాండు చేశారు. లేదంటే అంగన్వాడీలకు అండగా ఏఐటీయూసీ ఉద్యమంలోకి దిగుతుందని వారు హెచ్చరించారు. అంతకు మునుపు ఏఐటీయూసీ ప్రతినిధుల సభ ప్రారంభోత్సవ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ జిల్లా ఆఫీసు బేరర్స్ శ్రీరాములు, చంద్రశేఖర్ రెడ్డి, సీహెచ్ శివకుమార్, ఎన్ డి రవి, వైఎస్ మణి, శివ, కే. వై.రాజా, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం నుండి రెవిన్యూ డివిజన్ కు వెళ్ళాలంటే చౌడేపల్లి - రాయలపేట-పలమనేరు పోవాల్సిందే. ఐతే చౌడేపల్లి నుండి దాదాపు ఒకకిలోమీటర్ దాటిన తర్వాత విద్యుత్ సబ్ స్టేషన్ ప్రక్కన గల మలుపు వద్ద ఆదమరిస్తే తే సంగతులు రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుండ్లు ఉన్నాయి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు ప్రక్కన మట్టి కోతకు గురవడం,ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడక పోవడం వలన ఇక్కడ ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.గతం లో రెండు-మూడు ప్రమాదాలు కూడా ఇక్కడ జరిగాయి.కావున సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ,అటువైపు నుండి వచ్చే వాహనాలు అతివేగంగా వస్తుంటాయని మద్య లో వేగనిరోదకము ఏర్పాటు చేయాలని పలువురు వాహనచోదకులు అంటున్నారు.కావున సంబందిత అధికారులు సూచిక బోర్డులు,వేగనిరోదకాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మరింత మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి

**: కమిషనర్ హరిత**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కు 16, స్పందనలో 17 వినతులు వచ్చాయన్నారు. నగరంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరగా వెంటనే పనులు చేయాలని ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ నీరు సరైన సమయంలో సరఫరా చేయడం లేదని తెలుపగా, ప్రజలకు అందుబాటులో ఉన్న సమయంలో నీరు సక్రమంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పలు చోట్ల రోడ్డు పక్కన చెత్త ఉంటోందని, అపార్ట్మెంట్లు వద్ద నిత్యం డ్రైనేజీ కాలువలు బ్లాక్ అవుతున్నాయని శుభ్రం చేయించాలని కోరారు. నగరం శుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. కాలువల్లో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారని, అందువలన డ్రైనేజీ బ్లాక్ అవుతున్నాయన్నారు. ప్రజలు కూడా ఆలోచించి మీ ఇంటికి వస్తున్న మా సిబ్బంది తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, సేతుమాదవ్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డి. ఈ.లు సంజయ్ కుమార్, శ్రావణి, రవీంద్రా రెడ్డి, రాజు, మహేష్, నరేంద్ర, డి.సి.పీ.శ్రీనివాసులు రెడ్డి, ఏ.సి.పీ. బాల సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి ఉన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలో ఓటు హక్కు పై అవగాహన, ర్యాలీ కార్యక్రమం సోమవారం పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నగిరి ఆర్డీవో సృజన పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని కుల, మత, లింగ, జాతి, భాష, అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాల నిండిన పౌరులందరికీ ఓటు వేసే బాధ్యత, హక్కు, భారత రాజ్యాంగం ఆర్టికల్ 320 ద్వారా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయోధ్య రాముని అక్షింతలు

**- ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామానికి చేరివేత**



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో రామభద్రాపురం గ్రామంలో ఇటీవల పవిత్రమైన అయ్యోధ్య రామాలయం మందిరమున పూజలు చేసిన అక్షింతలు దేశంలోని ప్రతి గ్రామానికి చేరాలని విశ్వహిందూ పరిషత్ నేతల ద్వారా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు వాటిలో భాగంగా రామభద్రాపురం గ్రామము నందు మంగళ హారతులతో ప్రతి ఒక్కరూ పూజలు చేసి జై. శ్రీరామ్. జై. శ్రీరామ్ అంటూ పురవీధుల్లో తిరిగి అనంతరం ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవాలయాలలో పూజలు చేసి అనంతరం రామ మందిరం నందు రామ తీర్థ అక్షింతలు ముడుపు ను ఉంచి భక్తులకు వాటి విశిష్టత ను తెలిపి న స్థానిక ఎంపిటిసి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి . గ్రామ ప్రజలు సందీప్ ,సురేంద్ర నాయుడు, రఘుపతి నాయుడు రవీంద్ర బాబు, మహిళలు విచ్చేసినవారి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలం,దుర్గసముద్రం,కాటిపేరి సచివాలయాల ప్రాంగణం లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫథకాల గురించి వివరించడం జరిగింది.అదే విధముగా ఉజ్వల్ యోజనా గ్యాస్,లబ్దిదారులకు గ్యాస్ కిట్లు,ఆయుస్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇక వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ముందుకెళ్తోంది. దానిలో భాగంగా.. వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరుతో యాత్ర చేపట్టి ప్రజాక్షేత్రంలోకి వెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న ఈ కార్యక్రమం వచ్చే నెల 26 వరకు కొనసాగనుంది.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన ఆర్ఐఓ ప్రభాకర్ రెడ్డి



**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఉదయం ఇంటర్ విద్య ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరగబోవు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించామని వారికి కావలసిన సదుపాయాలు గదులు డెస్కు అన్ని ఉన్నాయని చుట్టుపక్కల ఉన్న ఎనిమిది కళాశాల విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు అన్ని వసతులు ఉన్నాయని ఇంకా రెండో కేంద్రాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యుగంధర్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ గిరిప్రకాష్ మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలపై అడుగులు వేయాలి : డాక్టర్ నిరంజన్ బాబు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో ఫార్మసిస్టుల సేవలు కీలకమని కృపానిధి కాలేజీ ఆఫ్ ఫార్మసీ, బెంగళూరు అకాడమిక్ డైరెక్టర్ యం, డి,కర్వేకర్ పేర్కొన్నారు, రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలో గల సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం నాడు డిజైన్ క్రిటికల్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ డిజైన్ ఇన్ అనలిటికల్ కెమిస్ట్రీ అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్‌ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వర్కషాప్ తో వక్తగా హాజరైన కాలేజీ ఆఫ్ ఫార్మసీ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ యం, నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ లపై అడుగులు వేయాలని ప్రసంగించారు, కళాశాల కరస్పాండెంట్ యం, సుమలత ఫార్మాస్యుటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ జి, సతీష్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభ- నవశకం ఆరంభ సభకి తరలిరండి

**- పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు**



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహిం చబోతున్న యువగళం ముగింపు సభ-నవశకం ఆరంభ సభకు తరలిరావాలని పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ లు కోరారు. సోమవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 226రోజులు, 3132కిలోమీటర్లు, 97నియోజకవర్గాల్లో కొనసాగిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వైసీపీ అవినీతి పాలనను ఎండగట్టారన్నారు. పుత్తూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డు నుంచి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. భోగాపురం ముగింపు సభకు వెళ్లడానికి-తిరిగి రావడానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 19వ తేదీన ప్రత్యేక రైళ్ల సౌకర్యం కల్పించడం జరిగిందని తెలియజేశారని, 00700 నంబరుతో చిత్తూరు నుంచి వచ్చే ప్రత్యేక రైలు రేణిగుంట రైల్వేస్టేషన్ నకు 19వ తేదీ మధ్యాహ్నం 1.30గంటలకు బయలుదేరుతుందని, 00702 నంబరు గల ప్రత్యేక రైలు 19వ తేదీ మధ్యాహ్నం 2.00గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుందని తెలియజేశారు. వీరందరికీ రాత్రి భోజనం రైలులోనే తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ఇవే రైళ్లు సభ ముగిసాక తిరుగుప్రయాణం సాగిస్తాయని తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురవుతున్న దేవాలయ భూములు

**- టిడిపి మండల అధ్యక్షులు బాబు నాయుడు**



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని అధికార పార్టీ నాయకులు దేవాలయాల భూముల సైతం ఆక్రమణలకు పాల్పడుతున్నారని సోమవారం నాడు మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ మధ్యకాలంలో మండలంలోని చిన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన అధికార పార్టీ సర్పంచ్ తన అధికారాన్ని ఉపయోగించి మూడు రాష్ట్రాలకు ఎంతో పవిత్రమైన గుడి వంక సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయ భూములను ఆక్రమించడమే కాకుండా దేవాలయ భూముల్లో బోర్లు వేస్తూ తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్న తరుణంలో గుడిపల్లి మండల టిడిపి నాయకులు మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో భూ ఆక్రమణలను నిరసిస్తూ అధికార పార్టీ నాయకుడు ఆక్రమించిన భూమిలో కూర్చుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అక్కడినుండి మండల తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించి అధికార పార్టీ చేస్తున్న ఆక్రమణ గురించి వివరిస్తూ దీనిపై తగు చర్యలు చేపట్టకపోతే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపినట్లు బాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బెట్టప్ప నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, భానుమూర్తి, లక్ష్మీపతి, మంజు, జనసేన నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయానికి వెండి పాదాలు వితరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయానికి కార్వేటి నగరం చెందిన కీర్తిశేషులు రాయల్ చెరువు గోపాల్ నాయుడు వారి కుటుంబ సభ్యులు ఆలయానికి 70 వేల రూపాయలు విలువచేసే వెండి పాదాలను ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కీర్తిశేషులు రాయల్ చెరువు శ్రీరాములు నాయుడు వారి కుటుంబ సభ్యులు ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, వారి కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సాయి, బాబి, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి



**కల్లూరు, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నూర్ భాషా, దూదేకుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇందాదుల్ల నూర్ భాషా, దూదేకుల నాయకులను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలుగుదేశం పార్టీ హయాంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్రంలో జరిగిన సమావేశాల్లో నూర్ భాషా దూదేకులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో నూర్ భాషా దూదేకుల కులానికి చెందినవారు ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండటం జరుగుతుందని అన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మానవతా సంస్థకి రూ. 5000 విరాళం

**కల్లూరు మేజర్ న్యూస్**

పీలేరు మానవత సంస్తకు పీలేరుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ కీ.శే.%+%. ముని రత్నయ్ మనుమరాలు చి:జి హేశ్రిత (తండ్రి ఉదయ్ )పుట్టినరోజు సందర్భంగా మానవత సంస్థకి ?5000/బి విరాళం అందచేయడంజరిగింది. ప్రతి సంవత్సరం బాలిక పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక సంస్థకు విరాళం ఇవ్వడం ఆనవాయితిగా వస్తూ ఈరోజు వారి కుటుంబ సభ్యులచే మానవత సంస్థకు పై రొక్కము అందజేయడం జరిగింది .ఈ పైకాన్ని మానవతా సేవా కార్యక్రమాలకు వినియోగించవలసిందిగా కుటుంబ సభ్యులు కోరారు. ఉదారతతో సేవా దృక్పథంతో మంచి కార్యక్రమానికి విరాళం ఇచ్చిన దాతలకు పీలేరు మానవత సంస్థ కమిటీ సభ్యులు మరియు మానవత చైర్మన్ వి రామచంద్ర అభినందనలు తెలియజేశారు అదేవిధంగా సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా ఉంటూ పలు కార్యక్రమాలు చేస్తున్న మానవతనుమరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రోడ్డు పనులు ప్రారంభం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం పరిధిలోని మల్లనూరు పంచాయతీ ఎంకే నూరు నుండి ఇంద్ర నగర్ వరకు తారు రోడ్డు పనులను సోమవారం చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించారు. దశాబ్దాలుగా రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రోడ్డు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని వైసిపి కుప్పం మండలం కన్వీనర్ మురుగేష్ పేర్కొన్నారు.రోడ్డు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్సీ భరత్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

## యువగళం ముగింపు సభకు తరలి రండి

**- పీ.ఎస్.మునిరత్నం**



**కుప్పం,మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27న కుప్పంలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ముగింపు సమావేశానికి కుప్పం నియోజకవర్గం నుండి టీడీపీ శ్రేణులు తరలిరావాలని టీడీపీ కుప్పం ఇంచార్జ్ మునిరత్నం పిలుపునిచ్చారు. 227 రోజుల పాటు కొనసాగిన లోకేష్ యువగళం పాదయాత్ర 97 నియోజకవర్గాల్లో 3130 కిలోమీటర్ల మేరకు సాగిందని డిసెంబర్ 20న విజయనగరం జిల్లా పోలిపల్లిలో యువగళం ముగింపు సభ జరుగుతుందన్నారు.. చిత్తూరు నుండి విశాఖపట్నం కు 19వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక రైలు వెళ్లనుందని టీడీపీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పేద ప్రజలకు సీఎం కానుక.. ఇంటింటికీ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా పేద ప్రజలకు సీఎం కానుక.. ఇంటింటికీ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయంలో భాగంగా వైస్సార్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఒకొక్క కుటుంబానికి 25 లక్షలు పెంచుతూ కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఈ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి వీలుంటుంది.అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స ఉచితంగా చేసుకోవడానికి వీలుంటుంది, చికిత్స చేసుకున్న తర్వాత వీరికి ఇంటిలోనే రెస్ట్ తీసుకోవడానికి మందులు కూడా ఉచితంగా డోర్ డెలివరీ చేయబడుతుంది.అదే విధంగా ఆరోగ్య ఆసరా డబ్బులు కూడా కూడా పేషెంట్ అకౌంట్లో జమ చేయబడుతుంది. ఈ యొక్క కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని కలెక్టర్ ఆఫీస్ అధికారులతో మాట్లాడడం జరిగింది. కుప్పం మున్సిపాలిటీ లోని సచివాలయం-2 లో ముఖ్యమంత్రి లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ను మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, వీరితో పాటు కౌన్సిలర్ రంగన్న, నాగరాజు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,ఆశా వర్కర్లు, ఏ.ఎన్. ఎం నర్సులు, వి ఆర్ ఓ లు అందరూ వీక్షించడం జరిగింది. ముఖ్యమంత్రి గొప్ప మనసుకు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు.

## కొండ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

వెదురుకుప్పం మండలం డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.స్వామివారినిప్రత్యేకంగా అలంకరించి సోమవారం పూజా ది కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను కార్య నిర్వాహకులు అందజేశారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మహిళలకు పసుపు కుంకుమతో సారె అందిస్తూ...! దుర్గమ్మ



**కుప్పం,మేజర్ న్యూస్:**

2024 ఎన్నికల్లో కుప్పం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కుప్పం మండల పరిధిలోని దాసేగౌనూరు పంచాయతీ, పరిధిలోనీ గుట్టపల్లిలో దుర్గమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పసుపు,కుంకుమ సారెలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో భరత్‌ను ఆశీర్వదించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## పురవీధులలో ఊరేగిన బంగారమ్మ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర సందర్భంగా సోమవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకరణతో పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు మహిళలు అమ్మవారికి కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీసుకున్నారు. నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయం నుంచి కమిటీ మరియు గ్రామస్తులచే ప్రత్యేకంగా అమ్మవారి కి వరుస తెచ్చి ఆలయ కమిటీకి అప్పగించారు. అమ్మవారికి అంబులు పోసి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, సదాశివేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా వివిధ దేశాలతో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఎస్సై దస్తగిరి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఆర్డీఓకు వినతి పత్రం అందించిన అంగన్వాడీలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గత ఎనిమిది రోజుల నుండి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె సోమవారంతో ఏడో రోజులు గడుస్తున్న సందర్భంగా ఐ సి డి ఎస్ పలమనేర్ ప్రాజెక్టులో ఉన్న అంగన్ వాడీ వర్కర్స్ హెల్పర్స్ పెద్ద ఎత్తున పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో కు మెమోరాండం సమర్పించారు. యూనియన్ నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, శాంతి, సరస్వతి, పద్మమ్మ, చిలకమ్మా, లక్ష్మి, జానకి, మంజునాథ్ అంగన్వాడి వాళ్లకు కనీసం వేతనం ఇరవై ఆరువేల రూపాయలు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ లక్షల రూపాయలు, వయోపరిమితి 50 సంవత్సరాలు, ఎఫ్ఆర్ రద్దు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అమలు పరచాలని, అంగన్వాడి కేంద్రాల అలాలు పగలకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మనోజ్ రెడ్డికి వివరించగా ఆయన స్పందిస్తూ ఇచ్చిన డిమాండ్లను జిల్లా కలెక్టర్ వారికి పంపి ఎటువంటి ఆదేశాలిస్తారో తెలియపరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, సమరశీల, అంగన్వాడి వర్కర్ సల్ఫర్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు.. డాక్టర్ అనూష**



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో పానాటూరు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్య హెల్త్ కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం ఉచితంగా చేసుకోవచ్చుని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష ,యమునా, ప్రియాంక ,మనిమేగల, భారత ,104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యల వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా డిసిసి అధ్యక్షులు భాస్కర్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర నిర్వహించే సమయంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని నాలుగున్నర సంవత్సరం అవుతున్న ఇంతవరకు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణ వద్ద ధర్నాలో భాగంగా ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు నుండి ర్యాలీగా మానవహారం నిర్వహించారు. తమ సమస్యలను మీరే పరిష్కరించాలి అని మొరపెట్టుకొని తమ నిరసనను తెలియజేశారు. మడమతిప్పని, మాట తప్పని, ముఖ్యమంత్రిగా పేరుగాంచిన జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2019 ఎన్నికల ముందు అంగన్వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. పెరిగిన ధరలకు అంగన్వాడీలకు ఇస్తున్న జీతాలు చాలక అప్పులు చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ కుటుంబాలను గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడి నాయకులు మమత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బందిని పంచాయతీ సిబ్బందిని పంపి దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరవ రోజు కొనసాగిన ధర్నాకు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పిల్లలు సంఘీభా వంగా పాల్గొని అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి దినకర్ ప్రసాద్, కన్నన్ పుష్ప రాజ్ తులసిమని సుబ్బారాయులు తారా సింగ్ ఉమేష్ గౌతమ్ రాజేశ్వరి తులసి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 2 లక్షలు ఆర్థిక సాయం మంజూరు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్. కె రోజా విజయపురం మండలం ఎం.అగరం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు పి. బాలకృష్ణ నాయుడు కుమారుడు పి.యోగి కుమార్ కు వినికిడి యంత్రం ఏర్పాటు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన 2.00లక్షల రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ని నగరి లోని మంత్రి కార్యాలయంలో సోమవారం అందచేశారు. వైస్సార్సీపీ నాయకులు పి. బాలకృష్ణ నాయుడు కుమారుడు యోగి కుమార్ కు చెన్నై లోని కే.కే.ఆర్ ఈ.ఎన్.టీ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో సర్జరీ ద్వారా వినికిడి యంత్రాన్ని అమర్చనున్నారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు బాలకృష్ణ నాయుడు మంత్రికి కృతజ్ఞతలు తెలియచేశారు.

**మారిన వాతావరణం, పెరిగిన దోమల బెడద**

## ప్రబలు తున్న జ్వరాలు

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్:** ఇటీవల సంభవించిన తుఫాన్ తాకిడి పలు గ్రామాల్లో వరద నీరు ప్రవహించింది. అక్కడక్కడా గ్రామాల్లో నీరు నిల్వ చేరి దోమలు విపరీతంగా విస్తరస్తుంది. పలు గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. దీంతో అనేకమంది ఆసుపత్రికి చేరుకునే పరిస్థితి ఏర్పడింది. మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్ణీత సమయంలో పని చేయడంతో,మిగిలిన వేలల్లో ప్రయివేట్ ఆసుపత్రి లను ప్రజలు సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆషా వర్కర్ లు,ఎంల్ ఎల్ హెచ్ పి లు,వైద్య సిబ్బంది ఉన్నపటికీ సరైన వైద్యం కోసం ప్రజలు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడుతుంది. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి అని,జ్వరాల పట్ల గ్రామ స్థాయిలో శిబిరాలు ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## దాతృత్వం చాటుకున్న శివశంకరరాజు



**మంగళం, మేజర్ న్యూస్:** మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ ఎల్ఐజి 4-135లో నివాసముండే ఎం. శ్రీనివాసరావుకు షుగర్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల కుడి కాలు పాదం భాగాన్ని వైద్యులు తొలగించారు. దీంతో శ్రీనివాసరావు కుటుంబం గడవడమే కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న పంచాయతీ వైసిపి బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సాయంగా 10 వేల రూపాయలను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీనివాసరావు భార్య విజయదుర్గతో కలిసి తుడా క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రపాల్ , వార్డు సభ్యులు మణి, చెంగలరాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలను అపోలో సంస్థకు అప్పగించాలనడం దారుణం

**- జెసికి చిత్తూరు టీడీపీ నాయకులు వినతి**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని చిత్తూరు ప్రభుత్వ వైద్యశాల కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు అనేక వైద్య సేవలను అందిస్తూ ప్రజలకు సౌకర్యవంతముగా ఉన్న చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ సంస్థ అయిన అపోలో సంస్థకు అప్పగించాలని వైసిపి ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని...ఈ దారుణం దుర్మార్గమని చిత్తూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. అపోలో సంస్థకు అప్పగించాలనే వైసిపి ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే నిలుపుదల చేయాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, పూతలపట్టు నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు, చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, కంద సామి, బాబు తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని వైసీపీ ప్రభుత్వం అపోలో సంస్థకు అప్పగించాలనడం దారుణమని జెసికి వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
### ఎన్‌సిసి ని ప్రారంభించిన ప్రధానోపాధ్యాయులు గిరిప్రకాష్

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:**



తిరుపతి జిల్లా పిచ్చాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తిరుపతి ఫైవ్ ఆంధ్ర బాలికల బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కెల్ నెల్ అనుజ్ వాద్వ, అజిత్ కుమార్, రమేష్ పర్యవేక్షణ లో 8వ తరగతి విద్యార్థులను 50 మందిని ఎన్‌సిసి శిక్షణకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సిసి కార్యక్రమాల్లో పాల్గొంటే ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ,ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. నేటి సమాజంలో ఎన్‌సిసి ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక కోటా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థులు ఎన్‌సిసి కోటాలో అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న కళాశాలలో సీట్లు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి సి టి ఓ మీరా కుమారి, అములు,ఉపాధ్యాయులు సుబ్రమణ్యం,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోహిత్ ను.. మీ బిడ్డగా ఆదరించండి..!

**తండ్రి అడుగుజాడల్లో నడిచే తనయుడు**

**గడప గడపలో.. ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో.. చెవిరెడ్డి లక్ష్మీ**

**తిరుపతి రూరల్,(చంద్రగిరి ), మేజర్ న్యూస్**



చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని కుంట్రపాకం పంచాయతీ పరిధిలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించగా స్థానిక మహిళలు ఆమె వెంట నడిచారు. చెవిరెడ్డి లక్ష్మీకి ప్రతి గడపలో కర్పూర హారతులతో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా మహిళలు చెవిరెడ్డి లక్ష్మీకి కుంకుమ బొట్టు పెట్టి తమ ఇంటి ఆడబిడ్డ గుమ్మం ముందుకు వచ్చినట్టుగా సాదరంగా గౌరవించారు. అనంతరం చెవిరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించారని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించాలని కోరారు. సేవ చేయాలన్న దృడ సంకల్పం, జగనన్న సహకారం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశయ సాధనకై జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని, తండ్రికి తగ్గ తనయుడుగా అందరికీ అందుబాటులో ఉండి మంచి చేస్తారన్నారు. చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తికి ఆయా గ్రామాల్లో జనం సానుకూలత వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు

**కార్వేటినగరం( మేజర్ న్యూస్):**



చిత్తూర్ పుత్తూరు జాతీయ రహదారిలో సోమ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కోట చెరువు దళిత వాడికి చెందిన యువకునికి గాయాలు తగిలింది వివరాలు ఇలా ఉంది. కోట చెరువు దళితవాడకు చెందిన దండయ్య కుమారుడు శేఖర్ ద్విచక్ర వాహనంలో పద్మ సరస్సుకు వెళుండగా పుత్తూరు నుంచి ఏపీ 39 టి ఎన్ 71 35 గల వాహనం ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం పుత్తూరుకు ఆటోలో తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

### వైయస్సార్ ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల ఉచిత వైద్యం.

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేసుకున్న వారికి ప్రభుత్వం రూ.25 లక్షల వరకు ఉచితంగా ఇస్తుందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజాప్రతినిధులకు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. అన్ని రకాల జబ్బులకు

# ప్రజాహితం.. సీఎం జగనన్న అభిమతం

## తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉద్ఘాటన

**ప్రతి పల్లెకు రూ.1 కోటి నిధులు ఆమోదం**

**సచివాలయం వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన**

**పంచాయతీలో రూ.కోట్లలో సంక్షేమ నిధులు**

**రూ.2 కోట్లకు పైగా నిధులు అభివృద్ధి పనులకు**

**చిన్నగొట్టిగల్లు మండలంలో..**

**మండలంలో విజయవంతంగా "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం**



**చిన్నగొట్టిగల్లు,(చంద్రగిరి), మేజర్ న్యూస్:**

ప్రజాహితం.. సీఎం జగనన్న అభిమతంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉద్ఘాటించారు. చిన్నగొట్టిగల్లు మండలంలో చేపట్టిన "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సోమవారం తిప్పిరెడ్డిగారి పల్లి, జంగావాండ్ల పల్లి, కోట బైలు, రంగన్నగారిగడ్డ, చిన్నగొట్టిగల్లు పంచాయతీలలో పార్టీ జెండాను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. సంక్షేమ, అభివృద్ధి నివేదికల బోర్డ్ ను ప్రారంభించారు. అనంతరం పండుగ వాతావరణంలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం జరిగింది. అంతకుముందు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు ప్రజల నుంచి ప్రశంసలు జల్లు కురిసింది.

**మేలు జరిగిందంటేనే ఓటు వేయండి..**

సీఎం జగనన్న మేలు చేశారని భావిస్తేనే ఓటు వేయండని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయం వ్యవస్థతో ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని కొనియాడారు. వ్యవస్థల్లో ప్రజలకు అనుకూలంగా సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి పంచాయతీకి రూ.కోట్లలో సంక్షేమ పథకాల ద్వారా నిధులు పంపిణీ చేశామన్నారు. ఏ నియోజకవర్గంలో జరగనంతగా చంద్రగిరిలో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. మమల్ని ఆశీర్వదించమని ప్రజల ముందుకు వచ్చే హక్కు ఒక్క వైఎస్ఆర్సీపీ కే ఉందన్నారు. తప్పుడు హామీలు గుప్పించి ప్రజలను మభ్యపెట్టే వారిని నమ్మి మోసపోవద్దని విన్నవించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గతంలో ఎవ్వరూ చేపట్టలేదన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించారని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఎవ్వరూ అమలు చేయబోరని పేర్కొన్నారు. తుడా రిజర్వు ఫారెస్ట్ పరిధిని సైతం దాటి చిన్నగొట్టిగల్లు మండలాన్ని తుడా పరిధిలో చేర్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఏకంగా మండలంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

**అంకిత భావంతో సేవ చేస్తా..**

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా.. ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తానని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కో పంచాయతీకి మిగుల పనుల పూర్తికి అదనంగా రూ.1 కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఎం ఆదేశానుసారం ఆయన వెంట నడిచేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తాడేపల్లికి వెళ్లారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనను నమ్మిన చంద్రగిరి ప్రజల కోసం చేసిన సాహసం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ప్రతి పల్లెలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రంతో పాటు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా ఛైర్మెన్ హోదాలో జగనన్న సమావేశ మందిరం, యోగా ధ్యాన మందిరం, ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. విపత్తుల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు భరోసా కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి, సీడీసీఎంఎస్ ఛైర్మన్ సహదేవరెడ్డి, జెడ్పీటీసీ స్వరూప మహేంద్ర రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొండారెడ్డి, పార్టీ అధ్యక్షులు ఖదీర్ అహ్మద్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరలు పాల్గొన్నారు.

## బదురున్నీసా సేవలు ఘననీయం.



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

విద్యాబోధనలో ఉపాధ్యాయురాలు బదురున్నీసా సేవలు ఘననీయమని తిరుపతి డీవైఈఓ ఆనందరెడ్డి అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు బదురున్నీసాను పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీవైఈఓ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు సోషియల్ ఉపాధ్యాయురాలుగా బదురున్నీసా ఉత్తమ సేవలు అందించారని అన్నారు. దీనికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఇందిరా, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, ఎంపీటీసీ సిరాజున్నిసా, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, లోకనాథరెడ్డి, గంగాధరయ్య, శ్రీనివాసులు, నసీమా, ఆసీఫా, ఫయాజ్ అహ్మద్, వైయస్సార్సీపీ నాయకులు కరీముల్లా, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతంతో వ్యవసాయ పంటలు సాగు చేయాలి.

**రొంపిచేర్ల, మేజర్ న్యూస్:**



ఘన జీవామృతం వినియోగించి వ్యవసాయ పంటలు సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయం ఎంటీ రమేష్ అన్నారు. సోమవారం స్థానిక గ్రామ సమాఖ్య కార్యాలయంలో మహిళా రైతులు, వివో లీడర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పంటలు సాగు చేసేటప్పుడు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, కృత్రిమ ఎరువుల వాడకాన్ని పెంచాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులలో పంటలు సాగు చేయడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగు చేసే పంటలకు ఘన జీవామృతం ఏవిధంగా వినియోగించాలి, తయారీ విధానాలపై అవగాహన కల్పించారు. 100కేజీల ఆవు పేడ, తగినంత ఆవు మూత్రం, 2 కేజీల బెల్లం, 2 కేజీ లు పప్పు దినుసుల పిండి, గుప్పెడు పొలం గట్టు చివరి మట్టిలను ఆవు మూత్రం కొద్ది, కొద్దిగా వేస్తూ కలుపుతూ ముద్దగా తయారు చేయాలని అన్నారు. ఈ మిశ్రమాలను పలుచగా పరిచి 7 రోజుల పాటు నీడలో ఆరబోసి తరువాత పొడిగా చేసి గోనె సంచెలో వేసి ఉంచాలని అన్నారు. ఇది 6నెలల వరకు నిలువ వుంచుకోవచ్చున్నారు. వీటిని మరల ఆవు పేడతో కలిపి వ్యవసాయానికి వినియోగిస్తే మంచి పంట దిగుబడులు వస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగు చేసిన పంటలు తింటే ఆరోగ్యంగా వుండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్2 కోమల, ఏపీఎమ్ బ్రహ్మానంద రెడ్డి, సీసీలు రమణా రెడ్డి, వెంకట నారాయణ స్వామి, నాగరాజ, ఐసీఆర్పీ లు అనంత లక్ష్మీ, విమల, నాగేశ్వరి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## రుయా రోగులకు పీపుల్స్ చారిటీ ట్రస్టు చేయూత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



రుయా ఆస్పత్రిని ఆశ్రయించి పేద రోగులకు వినియోగించే మంచాలు, స్టాండ్లను, స్ట్రక్చర్లు, అంటే ఖరీదైన వస్తువులన్నీ పరికరాలు రిపేరుతో పీపుల్స్ చారిటీ ట్రస్టు చేయూతనం దించారు. ఈ మేరకు సోమవారం రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ను సంప్రదించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.రవి ప్రభు సూపరిటెండెంట్ మాట్లాడుతూ మొదటి దశ పనులుగా దాదాపు 14 ఐసీయూ మంచాలు,10 స్ట్రక్చర్లు,10 వీల్ చైర్లు, దాదాపు 40 ఐ వి స్టాండ్లునుసుమారు లక్ష రూపాయలు ఖర్చు తోపూర్తి చేయించారన్నారు. ఈ వస్తువులన్నీ కొత్తగా కొనాలంటే దాదాపు 50 నుండి 60 లక్షలు ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి దాతలు ప్రభుత్వ ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించినట్లయితే పేదలకు మెరుగైన వైద్యం అందించవచ్చు న్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ చారిటీ ట్రస్ట్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పీపుల్స్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రుయా ఆసుపత్రిలో నిరుపకంగా ఉన్న కొన్ని పరికరాల్ని, వస్తువులను, సేకరించి రెండోదప్ప పనులుగా అన్ని పూర్తి చేయాలని సంకల్పంతో ఉన్నామన్నారు.పీపుల్స్ చారిటీ తిరుపతి వారు ఎప్పుడు రుయా ఆసుపత్రి సేవలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రుయాఏ.ఆర్.ఎం.ఓ.డాక్టర్ హరికృష్ణ, ఆసుపత్రి హెల్త్ సూపర్వైజర్ కె ఆర్ ప్రకాష్, లక్ష్మీనారాయణ ఎమ్మెన్వో, ఎస్ వి.వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు

## పడకేసిన పారిశుద్యం- ప్రభలుతున్న విషజ్వరాలు కనబడని వార్డు మెంబర్లు



**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**

మండలం లోని చారాల గ్రామపంచాయతీ పరిధి ఎనిమిద వార్డు లో పారిశుద్యం పడకేసింది.విచ్చలవిడిగా రోడ్లపైకి మురుగు నీరు వదులుతున్నారు.ఇది ఏమని ఎవరైనా అడిగితే కాలువలు కట్టించండి లేదా మురినీటిలో నడుచి వెళ్ళండి అంటూ వ్యంగ్యంగా సమాధానాలు చెప్తున్నారు.ఈ విషయం పైన వార్డు మెంబర్లకు చెప్పడానికి ప్రయత్నిస్తే వార్డు మెంబర్లు కనిపించడం లేదు.పంచాయతీ పరిపాలన లో వార్డు మెంబర్లే కీలకం కాబట్టి వార్డుమెంబర్లు కనబడలేదు.ఇక వాలంటీర్లకు చెప్పి అలసి పోయామని గ్రామస్తులు చెప్పడం గమనార్హం.ఈ సమస్య పైన గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించిననూ పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

### మదర్ థెరీసా పాఠశాలకు అరుదైన గౌరవం

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:**



మదర్ థెరిసా విద్యాసంస్థల యాజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ విద్యార్థుల సౌకర్యం కొరకు అధునాతన మరియు సాంకేతిక హంగులతో పెద్దపంజాణి మండలం లింగాపురం వద్ద నెలకొల్పిన మదర్ థెరీసా సిబిఎస్ఈ పాఠశాలకు 2023 సంవత్సరమునకు గాను బ్రెయిన్ ఫీడ్ హైదరాబాదు వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో భారత దేశంలోని అత్యంత వినూత్నమైన పాఠశాలగా గుర్తింపును పొందిందని విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్ర బాబు తెలిపారు.ఈ విభాగంలో భారత దేశంలోని దాదాపు 500 పాఠశాలలు పాల్గొనగా మదర్ థెరిసా పాఠశాలకు ఈ గౌరవం దక్కిందన్నారు.ఈ అవార్డును మదర్ థెరీసా పాఠశాల తరఫున మదర్ థెరీసా విద్యా సంస్థల చైర్మన్ సునీల్ స్వీకరించారు.

## శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం పెద్దలు దాతృత్వం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన కొప్పాల ఎల్లయ్య ముదిరాజ్ (35)అనే వ్యక్తి గుండెపోటుతో మరణించడం జరిగింది, ఆ కుటుంబానికి శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం తరఫున తమ వంతు సహాయంగా ముదిరాజ్ సంఘ పెద్దలు దాతృత్వంతో ఆయన కుమార్తె కొప్పాల రేణుక భాను పేరిట 35000/- ముప్పై ఐదు వేలు రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు బాండును ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముదిరాజ్ సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వల్లమ కన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వైవి రమణయ్య, గౌరవాధ్యక్షులు పిల్లారి బత్తినయ్య, చిట్టేటి చిన్న, సుధాకర్, ప్రధాన కార్యదర్శి అల్లిపూడి వెంకటేశ్వర్లు, కోశాధికారి బొజ్జ గోవింద స్వామి, గౌరవ సలహాదారులు తోటకూర కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కోనేటి అయ్యప్ప, యువత అధ్యక్షులు ఆకుల గురుమూర్తి, ఆర్ సుబ్రహ్మణ్యం సత్ర వాడ సతీష్ జి రాజా మఠం రాజేంద్ర, భాస్కర్ పెంచలయ్య , వెంకట కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ బాధిత ఆర్థిక సహాయం చేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

## ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదు

**నాగలాపురం,మేజర్ న్యూస్.**



ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం కన్వీనర్ ఎం నందిని ఆధ్వర్యంలో నాగలాపురం మండలంలోని పురవీధుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం లోని ప్రజలు సభ్యులుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవల్ ప్రేరణతో మహిళలందరూ రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించారు.సభ్యత్వ నమోదులో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలియజేశారు.అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చారనీ వాటన్నిటిపై రానున్న రోజుల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల పక్షాన పోరాడుతానన్నారు.చదువుకున్న యువత,మేధావులు, మహిళలు,కార్మికులు,రైతులు, నిజాయితీ గల ప్రతి ఒక్కరు,మన సామాన్యుని ఆయుధం చీపురు గుర్తుకు మద్దతు పలకాలని తెలియజేశారు.నాగలాపురం మండలంలో స్వచ్ఛందంగా నాయకత్వ బాధ్యతలు తీసుకొనుటకు ముందుకు రావాలని కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అజిత్,సూర్య,ధరణి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ వైద్యునికి అరుదైన గౌరవం

**డా.ఎం.జయచంద్రారెడ్డికి ప్రతిష్టాత్మక**

**"యంగ్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డు**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



స్విమ్స్ ఆధ్వర్యంలోని శ్రీబాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేకాధికారి డా.ఎం. జయచంద్రారెడ్డికి ప్రతిష్టాత్మక "యంగ్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డు లభించింది. టీటీడీ వైద్యునికి అరుదైన గౌరవం లభించింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి డా.ఎం.జయచంద్రారెడ్డిని అభినందించారు. విశాఖపట్నంలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా సదస్సులో డాక్టర్.మెట్టా.జయచంద్రారెడ్డికి "యంగ్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డు ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకొంటున్న మొదటి వ్యక్తి డా.జయచంద్రారెడ్డి. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాన్సర్ నిర్ధారణ – నివారణ, కీమోథెరపీ డే కేర్ సెంటర్లకు గౌరవ సలహాదారులుగా వ్యవహరిస్తున్నారు. ప్రతి సంవత్సరం అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ప్రధాన కార్యాలయంలోని సీనియర్ సర్జన్ల నిపుణుల కమిటీ దేశంలోని యువ (40 సంవత్సరాల లోపు) వారి నుండి ప్రతిష్టాత్మకమైన "యంగ్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. వివిధ రాష్ట్రాల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి "యంగ్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డు ఇవ్వడం జరుగుతుంది.

## బాల బాలికలకు శానిటైజర్ పంపిణీ

**- మన సంస్కృతి సేవ ట్రస్ట్ ,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి మన సంస్కృతి సేవా ట్రస్ట్ వారిచే శ్రీకాళహస్తి బీసీ ప్రభుత్వ బాలికలు, కాలేజ్ విద్యార్థినిలు 200 మందికి 2 నెలలుకు సరిపడే సాని టరీ నాప్కిన్స్ అందించి, వారి వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఫౌండర్ చైర్మన్ డా. కె హరినాథరెడ్డి మాట్లాడుతూ స్త్రీ శక్తి జీవన విధానానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ఆదర్శం.విద్యార్థినిలు బాగా చదువుకొని ఆర్థికంగా ఎదిగి, కుటుంబానికి అండగా వుంటూ,సమాజం లో మంచి పేరు గడించి,దేశ అభివృద్ధి లో కీలక భూమిక పోషించాలి అన్నారు. బీజేపీ మహిళా మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ తేజోవతి మాట్లాడుతూ "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత!" స్త్రీ ఎక్కడైతే పూజింపబడుతుందో అక్కడే సకల దేవతలు వశిస్తారు కాబట్టి మహిళలు ఆరోగ్యంగా సంతోషంగా అభివృద్ధి రంగంలో దూసుకెళ్తే ఆ గ్రామం ఆ రాష్ట్రం ఆదేశం అన్నింటిలో ముందుం టుంది.బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ అన్ని రంగాలలో దూసుకెళ్తూ సమాజానికి స్ఫూర్తిదాయ కంగా నిలవాలని అన్నారు. అలాగే బాల బాలికలు మహిళల సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందిపుచ్చుకొని మహిళలందరూ భారతదేశ అభివృద్ధిలో కీలక భూమి పోషించాలి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క విశిష్టత తెలియజేయడంలో మనమందరం భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ,హాస్టల్ సిబ్బంది సుభాషిణి, ఆనంద్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ విద్యార్థులకు శానిటైజర్ పంపిణీ చేస్తున్న ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థ

### ఎస్వీ సంప్రదాయ ఆలయ శిల్ప కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీవేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గాను సాయంత్రం కోర్సులలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఏడాది కాలం శిక్షణ కలిగిన సర్టిఫికేట్ కోర్సులైన "సంప్రదాయ కళంకారి కళ" "శిల్పకళలలో ప్రాథమిక అంశాలు అనే కోర్సులు నూతనంగా ప్రవేశ పెట్టారు. ఈ కోర్సుల లో ప్రవేశం పొందేందుకు ఆసక్తి కలిగిన మహిళలు, పురుషులకు కళాశాలలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుంది. కోర్సులో ప్రవేశం పొందేందుకు 10 వ తరగతి పాసై ఉండాలి. వీరికి గరిష్ట వయో పరిమితి లేదు. ఇతర వివరముల కొరకు ప్రిన్సిపాల్, ఎస్వీ సం ప్రదాయ ఆలయ నిర్మాణ శిల్ప శిక్షణ కళాశాల , అలిపిరి రోడ్, బాలాజీ లింక్ బస్ స్టాండ్ ప్రక్కన, తిరుపతి వారిని కానీ , 0877-2264637, మొబైల్ నెం.9866997290 ను సంప్రదించాలన్నా రు.



## ఆటో డ్రైవర్లకు అవగాహన

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

ఉప్పరపల్లి చెక్ పోస్ట్ ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ మేరకు సోమవారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి చెక్ పోస్ట్ ఆటో డ్రైవర్లకు రూరల్ సీఐ ఆదేశాలతో ఎస్సై ఎస్కే మూర్తి అవగాహన కల్పించి ప్రయాణికులతో నడుచుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ యూనిఫారం ధరించి లైసెన్సు, వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. ప్రయాణికులతో మంచిగా మాట్లాడాలని, మద్యం సేవించి వాహనము నడపకూడదని సూచించారు. ఆటోలను స్టాండ్ లో క్రమ పద్ధతిలో వరుస క్రమంగా ట్రాఫిక్ కి ఇబ్బందులు లేకుండా పెట్టుకోవాలని సూచించారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడీలు మెరుపు సమ్మె

- వందలాదిగా బైఠాయింపు

- సర్కారు దిగి రాకుంటే సమ్మె ఉధృతం - వామపక్ష నాయకులు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగనవాడి టీచర్లు, హెల్పర్లు తమ న్యాయపరమైన డిమాండ్లు సాధనే లక్ష్యంగా గత వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు సోమవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. వందలాదిగా బైఠాయించి మెరుపు సమ్మెకు దిగారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు వెయ్యిమందికి పైగా అంగన్వాడీలు మెరుపు సమ్మెలో పాల్గొని జగన్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఆర్డీవో కార్యాలయం అట్టుడికిపోయింది. దీంతో వన్ టౌన్ పోలీసులను ఆర్డీవో కార్యాలయం వద్ద మోహరించారు. అంగన్వాడీలు మెరుపు సమ్మెకు సంఘీభావం తెలియజేసిన సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య సంయుక్తంగా మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద చిన్నారులు, బాలింతలు, గర్భవతులు, కిషోర బాలికల సంరక్షణలో అమ్మ పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల పట్ల జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు హర్షణీయం కాదన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకూ, అంగన్వాడీల వేతనాలకు పొంతనే లేదన్నారు. అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు, ఉద్యోగ, ఆరోగ్య, జీవిత భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఇచ్చిన హామీలనైనా అమలు చేయమంటూ అంగన్వాడీలు సమ్మెకు దిగితే సచివాలయ ఉద్యోగుల చేత తాళాలు పగలగొట్టించి అంగన్వాడి కార్యక్రమాలు నిర్వహిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు మున్సిపల్, ఎల్లుండి విద్యుత్, తదుపరి ఇంకో శాఖా ఉద్యోగులు సమ్మెకు దిగితే వారి కార్యకలాపాలను కూడా సచివాలయ ఉద్యోగులతోనే చేయిస్తారా..? అంటూ ప్రశ్నించారు. అంగన్వాడీల ఉద్యమాన్ని ఉక్కు పాదంతో అణచివేసే క్రమంలో గత పాలకులు గుర్రాలతో తొక్కించి అపజయం పాలైన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం తీరు మార్చుకుని యుద్ధ ప్రాతిపదికన అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతికి తీసుకెళ్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రాజా, సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా శేఖర్

కార్వేటినగరం, మేజర్ న్యూస్:

శ్రీ వేంకటేశ్వర నాట్యనీరాజనం కార్యక్రమం స్థానిక మహతి ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లె గణిత ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉపాధ్యాయ రత్న అవార్డు గ్రహీత డాక్టర్.జే.శేఖర్‌కి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాకారులు తమ అద్భుతమ్మైన నాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్దుల్ని చేశారు.




# వైసీపీకి గోరి కడదాం! భారీగా తరలిరండి!

- ఇది ముగింపు సభ కాదు! యుద్ధం ప్రారంభ సభ!!
- చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల విన్నపం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లా పోలేపల్లిలో యువగలం పాదయాత్ర ముగింపు సభకి జిల్లా నుండి అశేషంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో యువగలం పాదయాత్ర దాదాపు 3132 కిలోమీటర్లు, 226 రోజులు జరిగిందని అన్నారు. 97 శాసనసభ నియోజకవర్గాల్లో 2100 గ్రామాలలో ప్రజలను పలకరిస్తూ! ప్రజలను కష్టాల్లో ఉన్న రైతులను ఓదారుస్తూ! ఆడబిడ్డలకు భరోసానిస్తూ! సాగిందని అన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభంలో ఈ పాదయాత్ర వారం రోజుల్లో ఆగిపోతుందని, ఇన్ని రోజులు జరగదని, అవహేళన చేసినటువంటి




చిత్తూరు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రాజకీయాలు విశ్లేషకుని, అధికార పార్టీ నాయకుల్ని నోరు మూయించే విధంగా, ముక్కు మీద వేలు వేసుకునే విధంగా ఈ పాదయాత్ర సాగిందని అన్నారు. రాష్ట్ర ప్రజల యొక్క భవితవ్యాన్ని కాపాడడం కోసం లోకేష్ బాబు చేసిన పాదయాత్ర విజయనగరం జిల్లాలో పోలేపల్లిలో ముగింపు సభ అంటున్నారు... కానీ ఇది నిజంగా యుద్ధం ప్రారంభంబించడానికి ఏర్పాటు చేసిన సభ. వైసిపి ప్రభుత్వానికి వైసీపీ పార్టీకి గోరీ కట్టడానికి..యుద్ధం ప్రారంభించిన సభ! ఎన్ని ఇబ్బందులు, ఎన్ని నిర్బంధాలు, పోలీసుల వేధింపులు, పోలీసులు అడ్డంకులు చేదించుకొని సాగిన సభ ఇది అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి, వాళ్ల సోదరీమణి షర్మిల పాదయాత్ర చేస్తే 6 అంచల భద్రత వ్యవస్థను కల్పించి, ఆరోజు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. ఈరోజు లోకేష్ బాబుకి ఎన్ని ఇబ్బందులు గురిచేసినా వర్షాల్ని, తుపాల్ని, ఎండల్ని సైతం లెక్కచేయకుండా ఈ యొక్కయాత్ర సాగిందని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ప్రజలు అశేషంగా తరలిరావాలని, సభను విజయవంతం చేసి, సమర శంఖారావం పూరించాలన్నారు. అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేషాక్, మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు, చిత్తూరు పార్లమెంట్ ప్రత్యేక ఆహ్వానితులు కంద్రా రమేష్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు దేవరాజుల నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణ నాయుడు, సురేషు, కంద స్వామి, బాలకృష్ణ. పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

ఈ నెల 20 వ తేదిన పుత్తూరు డిగ్రీ కళాశాల నందు జెకెసి, ఏపీఎస్-ఎస్డీసీ సహకారంతో నిర్వహిం చనున్న జాబ్మేళాను సద్వినియోగ చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. విజయులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మండల పరిధిలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళాకు పలు కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఎస్ఎస్-ఎసి నుండి డిగ్రీ, పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 20 వ తేది ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 9 గంటలకు తమ పూర్తి బయోడేటాతో పాటు అవసరమైన సర్టిఫికేట్లుతో హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత సెల్ నెంబర్ 7013025401, జేకేసీ మెంటర్ టీ. లోకేశ్వర్ 9912666402 నెంబర్లును సంప్రదించాలని తెలిపారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు







**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ విక్రాంత్ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విజయవంతంగా రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ ఫ్యూచర్ ట్రెండ్స్ సదస్సు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్‌లో సోమవారం రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ ఫ్యూచర్ ట్రెండ్స్" సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఇన్ చార్జి డీన్ ప్రొఫెసర్ టి.సుధ మాట్లాడుతూ ఇలాంటి ఇతివృత్తంపై జరిగే సదస్సులు డ్రగ్స్ ఆవిష్కరణ అభివృద్ధిలో నవీకరణలపై ఔత్సాహిక నిపుణులకు అవగాహన కల్పిస్తాయన్నారు. ప్రధాన వక్త, డాక్టర్. డి సాంబ రెడ్డి, రీజెంట్స్ ప్రొఫెసర్ టెక్సాస్ ఏఎం యూనివర్సిటీ హెల్త్ సైన్స్ సెంటర్, టెక్సాస్ న్యూ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై తన ఉపన్యాసం అందించారు. ఔషధ ఆవిష్కరణలో ఇటీవలి పురోగతులు కొత్త పద్ధతులను ఆయన నొక్కిచెప్పారు. గౌరవ అతిథి డాక్టర్ అయ్యప్ప చతుర్వేదుల, అసోసియేట్ ప్రొఫెసర్, యూనివర్శిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ హెల్త్ సైన్స్ సెంటర్, టెక్సాస్ అప్లికేషన్స్ ఆఫ్ ఫార్మాకోమెట్రిక్స్ ఇన్ మోడల్ ఇన్‌ఫార్మ్డ్ డ్రగ్ డెవలప్‌మెంట్‌పై తన ప్రసంగాన్ని అందించారు. సమర్థవంతమైన ఔషధ అభివృద్ధి నియంత్రణ నిర్ణయాలకు ఫార్మాకోమెట్రిక్స్ ఉపయోగాన్ని వివరించారు. ఐపెట్ కన్-2023 కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బి. శైలజ మాట్లాడుతూ వివిధ విశ్వవిద్యాలయాల నుంచి తమకు భారీ స్పందన లభించిందన్నారు. ఐపెట్ కన్- 2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ.శ్రీదేవి, కో-కన్వీనర్ ప్రొఫెసర్ బి.రమ్య కుబేర్ ఔషధ ఆవిష్కరణ అభివృద్ధికి సంబంధించి వివిధ థీమ్‌ల క్రింద వివిధ సాంకేతిక సెషన్‌లను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో సుమారు 220 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి భారతిని సదస్సుకు విచ్చేసిన ముఖ్య అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తులకు చీఫ్ ప్యాట్రన్, ప్రొఫెసర్.డి.భారతి బృందానికి అభినందనలు తెలిపారు.



జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు,
ఫోన్ నెంబర్: 94416 65773

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# పల్లెల్లో పర్యటిస్తూ..

# అందరినీ పలుకరిస్తూ..!

**-సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి**

**-గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం**



**చంద్రగిరి మేజర్ న్యూస్**

"పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల జనం సానుకూలత వ్యక్తం చేస్తున్నారు." చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా బీసీ కాలనీలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు.

**అంతటా.. అపూర్వ స్వాగతం..**

తెలుగుదేశం పార్టీకి కాస్త బలమని చెప్పుకునే గ్రామాల్లో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి జనం నుంచి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పలువురు మండల స్థాయి నేతలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వైకుంఠ ఏకాదశి

**- పనులు పరిశీలన**

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయం శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించినారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా క్యూలైన్లను, భక్తులకు వైకుంఠం ద్వారా భక్తులకు దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ పరిశీలించి అధికారులకు సూచనలను తెలియజేశారు. అదేవిధంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తారని తెలియజేశారు. ఎక్కడ కూడా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ కిషోర్ కుమార్,వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్, సబ్ ఇంచార్జ్ లక్ష్మయ్య మరియు ఆలయ అర్చకులు, పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జమ చేయవలసిన విద్యా దీవెన

**వసతి దీవన బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**టిఎన్ఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్షులు ప్రభు తేజ**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

విద్యార్థులకు వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంద చేయవలసిన విద్యా దీవెన, వసతి దీవన బకాయిలు వెంటనే విడుదల చేయాలని చిత్తూరు నియోజక వర్గం టిఎన్ఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్షులు ప్రభు తేజ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బకాయిలు విడుదల చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డిఆర్ఓ గారికి వినతిపత్ర అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన సుమారు నాలుగేళ్లలో విద్యార్థికి తీరని లోటు నష్టం ఏర్పడిందని. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు గత ప్రభుత్వంలో ప్రతి ఏడాది స్కాలర్షిప్ లేదా ఫీజు మెంబర్స్ ద్వారా కాలేజీల యాజమాన్యం ఖాతాలో నగదు జమ చేసేవారు. కానీ వైకాపా ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థికి కేవలం ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పేరుతో వంచన దారుణం.డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ డిప్లమో, ఐ టి ఐ చదువుతున్న విద్యార్థులకు గత ప్రభుత్వంలో డైరెక్ట్ కాలేజ్ మేనేజ్మెంట్ ఖాతాలోకి డబ్బులు జమ అవుతున్న నేపథ్యంలో, జగన్ రెడ్డి ప్రభుత్వం సుమారు నాలుగేళ్లలో నాలుగు విడతల బకాయిలు ఇంకా జమ కాలేదు.తమ తల్లిదండ్రులు అప్పో సప్పో చేసి ప్రతి ఏటా ఒక విడత డబ్బుని కాలేజ్ యజమానులకు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 16 లక్షల మందికి ఫీజు రియంబర్స్మెంట్ చలించితే, వైకాపా ప్రభుత్వంలో తొమ్మిది లక్షల మంది మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ చేసిందని,ఈ ఏడాదితే నాలుగో విడత విద్యా దీవెన వసతి దీవెన ఉన్న బకాయిలు పెండింగ్ పెట్టుకుంటా వాయిదాలు వేస్తున్నారు. పరిస్థితిలో ఉన్నారు.డిగ్రీ ,నర్సింగ్ , ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థులు కూడా ఈరోజు సర్టిఫికెట్లు అందకుండా సంవత్సరాలకు సంవత్సరాలు ఎదురు చూస్తే పరిస్థితి నెలకొనేది. చదివిన చదువుకు గుర్తింపు సర్టిఫికెట్ ఆ సర్టిఫికెట్ ఇవ్వకుండా చాలా కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు ఇబ్బంది గురి చేస్తున్నారు. కొన్ని కళాశాలలో ఫీజు కట్టిన తర్వాతే ఎగ్జామ్స్ పెడతామని విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్నారు. ఈ పరిస్థితి పై ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు విడతల విద్యా దీవన వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా నర్సింగ్ విద్యార్థులకు అందవలసిన పూర్తి ఫీజు రియంబర్స్ బకాయిలను చెల్లించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.విద్యార్థులకు జగన్ మోహన్ రెడ్డి కంస మామగా తయారయ్యారని బకాయిలు విడుదల చేయని పక్షంలో విద్యార్థులు సత్తా రానున్న ఎన్నికలలో లో జగన్మోహన్ రెడ్డికి రుచి చూపిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మండల అధ్యక్షుడు శ్యాంప్రసాద్, కార్యదర్శి రాజ్ కుమార్, సందీప్ , భరత్ , బి ఎస్ యూ నాయకులు చైతన్య, సూర్య, గిరీష్, రహమాన్ అనేక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఫోటో.విద్యార్థులకు జమ చేయవలసిన విద్యా దీవెన, వసతి దీవన బకాయిలు వెంటనే చేయాలని కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన టిఎన్ఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్షులు ప్రభు తేజ, విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు.

**ఏనుగు దాడిలో గాయపడిన వారికీ**

# అటవీ శాఖ ఆర్థిక సహాయం

**కుప్పం,మేజర్ న్యూస్:**



ఏనుగు దాడిలో గాయపడిన వారికీ అటవీ శాఖ వారు సోమవారంఆర్థిక సహాయం అందజేసారు.ఇటీవల శనివారము 16 వ తేదీ కుప్పం మండల పరిధిలోని ఒంటరి ఎనుగుదాడిలో గాయపడిన కరిసిద్దప్ప, ఆవులప్ప లు ప్రస్తుతం పీ.ఇ.ఎస్ లో చికిత్స పొందుతున్న వారికీ తక్షణ సహాయంగా మెడికల్ ఛార్జీలు క్రింద జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 30,000/- రూపాయాల అర్థిక సహాయాన్ని హాస్పిటల్ లో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందనీ,పలమనేరు సబ్ డి.ఎఫ్.ఓ అయిన వేణుగోపాల్ , కుప్పం ఇంఛార్జి ఎఫ్, ఆర్, ఓ వై.సి రెడ్డి తెలియజేసారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఈ విధముగా ఏనుగులు సంచారము ఉన్నప్పుడు అటవీశాఖ అధికారుల యెక్క సూచనలు, జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎవరూ కుడా ఏనుగులు సంచారములు ఉన్నప్పుడు పొలాలు దగ్గర తగు జాగ్రత్తలు తీసుకోనీ ప్రాణాలకు మీద కు తెచ్చుకోవద్దని కోరారు.

## కొర్లగుంట లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

**తిరుపతి మేజర్ న్యూస్ :**



తిరుపతిలో సోమవారం కొర్లగుంట ఏడవ డివిజన్ జనసేన అధ్యక్షుడు సాయి ఆధ్వర్యంలో టిడిపి మహిళా నేతలు స్థానికులతో కలిసి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, టిడిపి మహిళా నగర అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ లు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా మేము మీకు ఒక నమ్మకాన్ని భరోసాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, రేపు రాబోయే టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అష్ట కష్టాలు పడుతున్న రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరుగుతుందని, మీకు ఏ సమస్య వచ్చినా జనసేన టిడిపి అండగా ఉంటుందని, మూడు నెలలలో వైసీపీ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలుగుతుందని, తిరుపతిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఎవరికి ఇచ్చినా సరే వారిని కచ్చితంగా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని టిడిపి జనసేన నాయకులు అన్నారు.

# స్పందనకు 66 ఫిర్యాదులు



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

స్పందనలో వచ్చిన ఫిర్యాదులను మొదట ప్రాధాన్యతగా వాటిని పరిష్కరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని నేర విభాగం ఎస్పీ విమల కుమారి అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన నేర విభాగం ఎస్పి విమల కుమార్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనకు 66 ఫిర్యాదులు అందాయని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటిపై సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## తిరుమలలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల, మేజర్న్యూస్:**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. టీటీడీ చైర్మన్ భూముల కరుణాకర్ రెడ్డి మరియు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. రాత్రికి ఆయన తిరుమలలోనే బస చేసి శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అవుతారు.

**యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**




18 సం. లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్తినులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సం. నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా నమోదు అయ్యి ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని అందులో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ఇంకా నమోదు కాని విద్యార్థినుల కొరకు శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలో రేపు మంగళవారం ఓటరు నమోదుకు సంబంధిత ఫారాలు, సంబంధిత అధికారులను పంపడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని సమన్వయంతో వినియోగించు కుని ఓటరుగా నమోదు చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో విసి భారతి, అదికారులు పాల్గొన్నారు.

**ఎట్టకేలకు చెన్నేరి సరిహద్దు వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగింపు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్.**



తిరుపతి జిల్లా, సత్యవేడు మండలం, దానంకువ్వం పంచాయితీ, చెన్నేరి గ్రామానికి సరిహద్దున ప్రభుత్వ భూమి ఆక్రమణ విముక్తి లభించింది. "చెన్నేరి సరిహద్దున ప్రభుత్వ భూములు గోవిందా.. అనే శీర్షికన ఓ దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమయింది. దీనిపై స్థానిక తహశీల్దార్ షేక్ జరీన ఎట్టకేలకు స్పందించారు. చెన్నేరి సరిహద్దున ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కంచె వేసిన వారే తహశీల్దార్ షేక్ జరీన ఆదేశాల మేరకు కంచెను తొలగించారు. దీంతో కబ్జా కోరల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది. కబ్జాలపై రెవెన్యూ అధికారులు తీసుకున్న చర్యల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వెబినార్ ఆన్ ఎలోక్వెన్స్ స్కిల్స్ అన్ లైన్ సదస్సు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వెబినార్ ఆన్ ఎలోక్వెన్స్ స్కిల్స్ అనే అంశం పై సోమవారం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆన్ లైన్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ జాబీనా సుల్తానా, కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయురాలు, కాలేజీ అఫ్ కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ సైన్సస్, మజ్ మాః విశ్వావిద్యాలయం, కింగడోమ్ అఫ్ సౌదీ అరేబియా జూమ్ ఆన్లైన్ ద్వారా విచ్చేసి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ ద్వారా 533 సేవలు అందిస్తున్నాం

**- జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**



ప్రభుత్వ సేవలను ప్రజలు సులభతరంగా పొందడానికి, పరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు గ్రామ,వార్డ్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో ఉద్యోగుల నియామకాలను చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. సోమవారం చిత్తూరు నగరంలోని దుర్గా నగర్ కాలనీలో గల సీఎంఎస్ఎస్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు నాలుగు రోజులు పాటు డిజిటలైజేషన్, సుస్థిరాభివృద్ధి, సర్వీస్ రూల్స్ గురించి నిర్వహించే సదస్సును జెడ్ పి చైర్మన్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఎల్ డి ఓ రవికుమార్ లతో కలిసి ప్రారంభించారు. లక్ష మందికి పైగా ఉద్యోగాలను ఏకకాలంలో కల్పించి గ్రామీణ స్థాయిలో ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

## పంపిణీకి ట్యాబ్‌లు సిద్ధం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించడానికి ట్యాబ్ లు సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. సోమవారం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నుంచి స్థానిక ఎంఈఓ కార్యాలయానికి 170 ట్యాబ్ లు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు టాబ్ లు అందించినట్లు చెప్పారు. వీటిని ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్ కు ఘన స్వాగతం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం లభించింది. వికసిత భారత్ కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్ కు పద్మావతి అతిథి గృహానికి వద్ద బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ఉన్నారు.

# పొనగంటి భాస్కర్ కి ఘన సన్మానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



బిజెపి జిల్లా నూతన అధికార ప్రతినిధిగా పొనగంటి భాస్కర్ నిరుమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు బెస్త చంద్రప్ప ఆధ్వర్యంలో పొనగంటి భాస్కర్ ను రాష్ట్ర అధికార ప్రతినిధులు జి. భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సూరి పాకంముని సుబ్రహ్మణ్యం, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, డాక్టర్ నరేష్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు టిడి వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్ పాల్గొని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించి బాధ్యతలు అప్పగించిందన్నారు. పొనగంటి భాస్కర్ లాగా నిరంతరం పార్టీ సేవ చేస్తూ గత 34 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలలో పాల్గొని బిజెపి సేవా కార్యక్రమంలో పాల్గొని ముందుకు నడుస్తూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి తద్వారా ప్రజలను బిజెపి వైపు ఆకర్షితుల చేయడానికి చాలా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ నేను గత 34 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి పార్టీలో పనిచేస్తున్న సందర్భంగా నాకు సహకరించినటువంటి బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని వెచ్చించి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఇంటి ఇంట్టికి తిరిగి తెలియజేస్తానన్నారు. ప్రజలను బిజెపి వైపుకి ఆకర్షితులు చేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**ఆరోగ్య శ్రీ సేవలను మరింత విస్తరించేలా చర్యలు చేపడతాం**

**యం.పి.పి కె.యువరాజు**

**వి.కోట, మేజర్‌న్యూస్:**



వి.కోట కొత్త సంస్కరణలు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ,4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృత అవగాహన కల్పించేలా మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంబించడాన్ని, స్థానిక వి.కోట వెలుగు కార్యాలయం నందు వర్చువల్ విధానం ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వి.కోట యం.పి.పి కె.యువరాజు,వి.కోట మండల కన్వీనర్ డి.ఆర్. బాలగురునాథ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,మండల తాసిల్దార్ చిట్టిబాబు,యం.పి.డిఓ మహమ్మద్ రఫీ,డాక్టర్ రాజేష్,మండల సర్పంచులు,యం.పి.టి.సిలు, హాజరైరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యం.పి.పి యువరాజు మాట్లాడుతూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా నడిపిస్తూ,వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా మీద ఏడాదికి రూ4,100 కోట్లకు పైగా ఖర్చు చేసి,వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో చేసిన,చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ 32,279 కోట్లు అని,ప్రజల ఆరోగ్యానికి చరిత్రలో ఇంత పెద్ద పీఠ వేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని కొనియాడారు. అనంతరం ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేశారు.

**యువగళం పాదయాత్ర**

**ముగింపు విజయోత్సవ సభను జయప్రదం చేయండి**

**- జి జే యం చారిటబుల్ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**



తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి యువ గళం పాదయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 97 నియోజకవర్గాలు మీదుగా 226 రోజులు 3132 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా విజయనగరం జిల్లా భోగాపురం మండలం, పోలిపల్లి వద్ద ముగింపు సభ ఈ నెల 20వ తేది నిర్వహించను న్నారని జి జే యం చారిటబుల్ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు చిత్తూరు నగరం నుండి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జి జె యం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్ చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలకు చిత్తూరు రైల్వేస్టేషన్ నుంచి చంద్రగిరి నియోజక వర్గానికి పాకాల రైల్వే స్టేషన్,రేణిగుంట రైల్వే స్టేషన్ నుంచి ముగింపు సభాస్థలి విజయనగరం వరకు 18 బోగిలుతో కూడిన ప్రత్యేక రైలును వివిధ వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందని కావున తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ 20 వ తేది నాడు జరిగే యువగళం ముగింపు విజయోత్సవ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసుకొని గురువారం నాడు అనగా 21వ తేదీ మధ్యాహ్నం 12.30కి విజయనగరం నుండి తిరుగు ప్రయాణంలో సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు.

**పిచ్చాటూరులో భక్తి ప్రవక్తులతో త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు**

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:**



మండల కేంద్రమైన పిచ్చాటూరులో సోమవారం భక్తి ప్రవత్తులతో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో సంఘం గౌరవ అధ్యక్షులు జి నాగరాజు మాట్లాడుతూ ధనుర్మాసంలో ప్రతి ఏటా శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఉదయం స్థానిక మలయ పెరుమాళ్ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ త్యాగరాజు,శ్రీ పురందర దాసు, శ్రీ ముత్తుస్వామి దీక్షితుల చిత్రపటాన్ని ఆలయంలో పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్థానికంగా ఉన్న ఎంకేటి కళ్యాణ మండపంలో మంగళంపాడు ఎం శివ,ఏ కార్తిక్, ఎన్ ఆర్ కన్నన్, ఆనంద్‌ల నాదస్వరం పి దశరథ, వేణుగోపాల్,గణపతి, గణేష్ డోలు విద్వాంసులు సంగీత కచేరి నిర్వహించి కీర్తనలు ఆలపించారు ఈ కార్యక్రమానికి పుత్తూరు తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు తమిళనాడు నుండి సంగీత విద్వాంసులు పాల్గొన్నారు కచ్చేరికి వచ్చిన వారికి మాజీ ఏఎంసీ చైర్మన్ టిడిపి నాయకులు మండల క్లస్టర్ డి ఇలంగోవన్ రెడ్డి అన్నదానం చేశారు.